నువ్వంటే నా నవ్వు నేనంటే నే నువ్వు నువ్వంటూ నేనంటూ లేమని అవునంటూ మాటివ్వు

నిజమంటూ నే నువ్వు నే రాని దూరలే నువ్వు పోవని ఎటు వున్నా నా నడక వస్తాగా నీ వెనుక

దగ్గరగా రానీను దూరమే నే వేసే ప్రతి అడుగు ఎక్కడికో నువ్వుఅడుగు నిలుచున్న నే వైపే చేరేనులే

నీ అడుగేమో పది నేల గుడి అయినదే నీ చూపేమో సడి లేని ఉరుమయినదే

నువ్వు ఆకాశం నేను నీకోసం తడిసిపోదామ ఈ వానలో

ఈ చినుకు ఆ మేఘం విడిపోవు అసలే సూర్యుడితో జత కట్టి ఒకటవుతాయే నీడలో

నలుపల్లె మల్లెలో తెలుపలే ఈ భువి కే వెలుగిచ్చే వరమే ఈ ప్రేమ నే ఇటు వస్తాననుకోలేదా

తలుపు అస్సలు తీయవు తడితే పో పసి వాడని జాలే పడితే బుగ్గన ముద్దిచ్చి చంపేసావే

నువ్వు నేనంటూ పలికే పదముల్లో అదరాలు తగిలేనే కలిసే ఉన్నా మనమంటూ పాడు పెదవుల్లో చూడు

క్షణమయిన విడిపోవులే

ఇది ఓ వేదం పద ఋజువు అవుదాం అంతులేని ప్రేమ కే మనం నివురు తొలగేలా

నిజము గెలిచేలే మౌనమే మాట మార్చేసిన

నువ్ నవ్వేటి కోపానివే మనసతికిన ఓ రాయివే నువ్ కలిసొచ్చే శాపనివే నీరల్లే మారేటి రూపానివే

నచ్చే దారుల్లో నడిచే నదులయినా కాదన్నా కలవాలి సంద్రంలోనే విడివిడి గా ఉన్న విడిపోలేకున్న

ప్రవహించే ప్రణయం ఇదే వద్దన్నా తిరిగేటి భూమీద ఒట్టు నా ప్రాణం తిరిగేనే ఇక నీ చుట్టూ నాలోనే

నవ్వుంటు నీతోనే నేనంటూ ఈ భువిలో విహరించే వరమే ఈ ప్రేమ

www.telugulyrics.org